
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 43.5, కనిష్ఠం 27.7
నిర్మల్
జిల్లా వార్తలు
6
సోమవారం 6 మే 2024





ప్రజలకు అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ



సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ





గాడిద గుడ్డు పోస్టర్లతో కాంగ్రెస్ కార్యకర్త



సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్‌లో జోష్!

- రాహుల్ గాంధీ సభ సక్సెస్
- ఫలించిన నేతల సమిష్టి కృషి
- ఎండలోనూ భారీగా తరలొచ్చిన జనం
- ఆకట్టుకున్న నేతల ప్రసంగాలు
- ఇక హోరాహోరీకి సిద్ధమవుతున్న కాంగ్రెస్



సీతక్కతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ



రాహుల్ ప్రసంగాన్ని సెల్‌లో బంధిస్తున్న ప్రజలు

నిర్మల్, మే5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్‌లో నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బహిరంగ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీలో నేతల్లో నూతనోత్సాహం నెలకొంది. బహిరంగ సభకు జనం ఊహించిన దానికంటే రెట్టింపుగా తరలిరావడంతో ఆ పార్టీ కేడర్‌లో జోష్ నిండుకుంది. రాహుల్ సభ సక్సెస్ కోసం వారంరోజులుగా జిల్లాఇన్‌చార్జీ మంత్రి సీతక్క చేసిన కృషి ఫలించింది. మంత్రి సీతక్క ఓ వైపు లోక్‌సభ అభ్యర్థి సుగుణక్క తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే మరోవైపు చేరికల పర్వాన్ని కొనసాగించారు. దీంతోపాటు నేతలు, కార్యకర్తల మధ్యసమన్వయం కుదురుస్తూ రాహుల్ సభ సక్సెస్‌కు ప్రణాళికలు రూపొందించారు. జన సమీకరణలకు ఆమె పకడ్బందీగా లక్ష్యాలను నిర్దేశించారు. బోథ్, ఖానాపూర్, ముథోల్, నిర్మల్ నియోజకవర్గాల నుంచి భారీసంఖ్యలో జనాన్ని సమీకరించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. ఈ నాలుగు నియోజకవర్గాల నుంచే కాకుండా ఆదిలాబాద్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల నుంచి కూడా కార్యకర్తలు పెద్దసంఖ్యలో రాహుల్ సభకు తరలివచ్చారు. రాహుల్‌గాంధీ దాదాపు అరగంటకుపైగా మాట్లాడి జనాన్ని ఆకట్టుకున్నారు. రాహుల్ ప్రసంగానికి ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఆదిలాబాద్ నియోజకవర్గంపై ఆసక్తిగా ప్రసంగించి జనాలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఆదివాసీ ఆడబిడ్డ సుగుణక్కను గెలిపించాలని కోరారు. 70 ఏళ్లలో ఒక్కసారి కూడా ఏ ఒక్క పార్టీ మహిళకు పార్లమెంట్ టికెట్ ఇవ్వలేదని, అలాంటిది కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి మహిళలను గౌరవించిందని అన్నారు. రాహుల్‌గాంధీ కేవలం బీజేపీ, మోదీని మాత్రమే టార్గెట్ చేస్తూ ప్రసంగించారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశమంతా అమలు చేస్తామంటూ ప్రకటించారు. రాహుల్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా వినడంతో కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఆదివారం ఉదయం నుంచే ఎండ తీవ్రత తారస్థాయికి చేరుకుంది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం భారీ సంఖ్యలో సభాస్థలికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సభాస్థలిలో భారీ టెంట్లు వేయడమేకాకుండా తాగునీటి సౌకర్యం సైతం కల్పించారు. కాగా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీతో 'నువ్వానేనా' అన్నట్లు పోటీ పడుతున్న కాంగ్రెస్‌పార్టీకి రాహుల్ పర్యటన మరింత కలిసివచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. సభసక్సెస్‌తో ఇక్కడి నేతల శ్రమకు ఫలితం లభించినట్లయ్యిందంటున్నారు. మంత్రి సీతక్కతో పాటు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, ఇటీవల పార్టీలో చేరిన మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జులతోపాటు తదితరులు జనసమీకరణ కోసం పెద్ద ఎత్తున శ్రమించారు. సభకు భారీగా జనం తరలిరావడంతో వేదికపై ఉన్న పీసీసీ నాయకుల ముఖాల్లో ఉత్సాహం కనిపించింది.



- రాహుల్ గాంధీకి గుస్సాడీ బహూకరిస్తున్న ఎంపీ అభ్యర్థి సుగుణ

సీతక్క నేతృత్వంలో..

జిల్లాలో నిస్తేజంలో కాంగ్రెస్ పార్టీ కోసం ఇన్‌చార్జీ మంత్రి సీతక్క కొద్దిరోజుల నుంచి శ్రమిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇక్కడి నలువైపులా ఆమె సుడిగాలి పర్యటనలు జరుపుతూ నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నారు. జిల్లాపై పూర్తిపట్టు సాధించిన సీతక్క ఇక పార్టీ విస్తరణపై దృష్టి కేంద్రీకరించారు. ఓవైపు చేరికలను కొనసాగిస్తూనే మరోవైపు లోక్‌సభ అభ్యర్థి సుగుణక్క తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఈక్రమంలోనే నిర్మల్‌లో రాహుల్‌గాంధీ సభకోసం ఆమె గత వారంరోజుల నుంచి శ్రమించారు. ఓ వైపు నేతలందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తూ జనసమీకరణపై ఫోకస్ పెట్టారు. ఎవరి బాధ్యతలను వారికి అప్పగిస్తూ వారందరిని సభానిర్వహణ పనుల్లో భాగస్వాములను చేశారు.

ఆకట్టుకున్న ప్రసంగాలు

నిర్మల్‌లో జరిగిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, పార్టీనాయకులు అద్దంకి దయాకర్ చేసిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాహుల్‌గాంధీ ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకొని విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యంగా రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్‌లపై రాహుల్ చాలాసేపు మాట్లాడారు. దీంతోపాటు తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే దేశమంతా అమలుచేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం జనాన్ని ఆకట్టుకునే రీతిలో 'లక్ష ఓట్ల మెజార్టీతో సుగుణక్కను గెలిపిద్దాం' అంటూ నినాదాలు చేయించారు. మంత్రి సీతక్క సైతం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై విమర్శలు చేస్తూ ఘాటుగా విమర్శించారు. స్థానిక నేతల ప్రసంగాలు సైతం అందరిని ఆకట్టుకున్నాయి.

ఇక హోరాహోరీకి రంగం సిద్ధం

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుల మధ్య సయోధ్య కోసం మంత్రి సీతక్కచేస్తున్న ప్రయత్నాలు క్రమంగా ఫలిస్తుండడం, రాహుల్‌గాంధీ సభ సక్సెస్ కావడంతో ఇక కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయనుంది. ఇప్పటికే మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మొదటి, రెండోదశ ఎన్నికల ప్రచారాన్ని పూర్తిచేశారు. ఇక చివరిదశ ఎన్నికల ప్రచారంపైనే మంత్రి సీతక్కతోపాటు ఆయా నియోజకవర్గాల నేతలు, డీసీసీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగనున్నారు. బీఆర్ఎస్ కన్నా బీజేపీనే లక్ష్యంగా చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. బీజేపీపై ఎదురుదాడి కొనసాగిస్తూ జనానికి మరింత చేరువకావాలని యోచిస్తున్నారు.

రాహుల్ సభ సైడ్‌లైట్స్..

1. రాహుల్ గాంధీ నాందేడ్ నుంచి నిర్మల్‌కు మధ్యాహ్నం 12.45 నిమిషాలకు చేరుకున్నారు.
2. మధ్యాహ్నం 12.50 నిమిషాలకు సభా వేదికకు చేరుకున్నారు.
3. రాహుల్‌గాంధీ 1.10 గంటలకు తన ప్రసంగాన్ని ప్రారంభించి 1.35 నిమిషాలకు ముగించారు. రాహుల్ మరొకరు తెలుగులో అనువాదం చేశారు.
4. సభా ప్రాంగణంలో బీజేపీ సర్కారు ప్రజలకు చేసింది గాడిద గుడ్డు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.
5. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా ఎక్కువ మంది చెట్ల నీడన ఉండిపోయారు.
6. రాహుల్‌గాంధీ, అద్దంకి దయాకర్‌లు బీజేపీ, మోదీ గురించి తన ప్రసంగంలో విమర్శించినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.



సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం..

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుహామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలుకాలేదని ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సభలో కేటీఆర్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఈ వేదిక నుంచి కేటీఆర్‌కు ఒక సూచన చేస్తున్నా.. అయ్యా.. నీకు సినీపరిశ్రమ వాళ్లు బాగా తెలుసుకదా.. నువ్వు చీరకట్టు కొని ఆడపిల్లలా మంచిగా తయారై ఆర్టీసీ బస్సు ఎక్కు.. నిన్ను టికెట్‌కి డబ్బులు అడిగితే ఆరు గ్యారంటీలు అమలు కానట్టే.. ఒకవేళ టికెట్ అడగకపోతే మేము ఆరుగ్యారంటీలు అమలుచేసినట్టే..' అని సవాల్ విసిరారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడిఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రజలు న్యాయం పక్షాన నిలబడాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు. ఈనెల9లోపు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సీఎం ప్రకటించారు.

మోదీ మళ్లీ వస్తే ప్రమాదం : మంత్రి సీతక్క

నిర్మల్‌రూరల్: మళ్లీ నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి వస్తే స్వాతంత్రానికి పూర్వంఉన్న అస్పృశ్యత సమాజం అవతరించే ప్రమాదం ఉందని మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తంచేశారు. జనజాతర సభలో ఆమె మాట్లాడారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని, దీంతో రిజర్వేషన్లు సహా రాజ్యాంగబద్ధమైన హక్కులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాటంచేసిన ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించాలన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేసేందుకు అంతా సమిష్టిగా పని చేయాలని కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజలకు సమాధానం చెప్పాలి: ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

పదేళ్లపాలనలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఏం చేశాయో చెప్పాలని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు డిమాండ్‌చేశారు. జనజాతరలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకం, పోడు భూముల చట్టం, ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం కాంగ్రెస్ తీసుకొచ్చినవేనని తెలిపారు. దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిన బీజేపీ, బీఆర్ఎస్

- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

నిర్మల్‌కల్చరల్: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాయని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఆదివారం నిర్మల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సభ నిర్మల్‌లో నిర్వహించడానికి ఎంతోప్రాధాన్యత ఉందన్నారు. రాంజీ గోండును ఉరితీసిన వేయి ఉరుల మర్రి వద్ద సభ జరుపుకుంటున్నామని తెలిపారు. పోడుభూములకు హక్కులు కల్పించాలని అంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేధించిందన్నారు. కేంద్రప్రభుత్వం వారికి సహకరించిందన్నారు. పెట్రోల్, డీజిల్ పెంచడంతో ట్రాక్టర్ల ధరలు పెరిగాయన్నారు. విత్తనాల ధరలు పెంచడంతో వ్యవసాయం భారంగా మారిందన్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు అప్పులపాలయ్యారన్నారు. కేసీఆర్ చిన్న రైతులు, కౌలు రైతులను ఆదుకోలేదన్నారు. భూస్వాములకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. కేంద్రంలోని బీజేపీ యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

రాహుల్ సభకు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

లక్ష్మణచాంద, మే5: మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రాహుల్ గాంధీ సభకు తరలివెళ్లారు. ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించనున్న దృష్ట్యా ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ప్రచారం చేయటం కోసం నిర్వహించిన ఈ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

దిలావర్‌పూర్, మే5: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణలో భాగంగా వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వాలీబాల్ శిక్షకుడు అంబాజీ మాట్లాడారు. వేసవివాలీబాల్ శిక్షణ శిబిరం నెల రోజులపాటు కొనసాగుతుందన్నారు. ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి 6:30 గంటల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని కోరారు.

నిర్మల్‌లో కార్ల్ మార్క్స్ జయంతి

నిర్మల్ కల్చరల్, మే5: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం కార్ల్ మార్క్స్ జయంతిని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మార్క్స్ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దుర్గం నూతన్ కుమార్, శంభు, డి. తిరుపతి, నర్సయ్య, నవీన్, దిగంబర్, అఫ్జల్ పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక ఒకరి ఆత్మహత్య

నర్సాపూర్(జి), మే5: కడుపు నొప్పి భరించలేక ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చాక్‌పల్లి గ్రామానికి చెందిన కూన మేఘన (19) డిగ్రీ చదువుతోంది. గత కొన్నినెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతోంది. ఆదివారం నొప్పి తీవ్రం కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మునిగెల హన్మాండ్లు తెలిపారు.



ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న భక్తులు

అడెల్లి పోచమ్మకు ప్రత్యేక పూజలు

సారంగాపూర్, మే5: మండలంలో గల అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి కానుకలను హుండీలలో వేశారు. భక్తులు జాతకాన్ని సరిచూసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండడానికి ఆలయ ఇన్‌చార్జి ఈవో రంగు రవికిషన్ గౌడ్‌లు చర్యలు చేపట్టారు.

'భౌతిక దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి'

ఖానాపూర్, మే5: వెంకట్ మహేంద్రపై భౌతికదాడి చేసి హత్య ప్రయత్నం చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసుల్లో వారికి వ్యతిరేక కక్షిదారుల తరఫున వాదిస్తున్నామన్న నెపంతో భౌతికదాడులకు పాల్పడి వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదన్నారు. తాము వృత్తిధర్మంలో భాగంగా మాత్రమే కేసులు వాదించి గెలవాలని తపనతో ఉంటామని, నిజానికి ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషాలు ఉండవని, సమాజం గుర్తించకుండా దాడుల కు దిగడం సరికాదన్నారు. తాము బాధ్యత గల న్యాయవాది వృత్తిలో ఉన్నామన్న స్పృహతో చట్టపర చర్యలకు విలువనిస్తామన్నారు. క్షణికావేశంతో వ్యక్తిగత దాడులకు పాల్పడుతూ జీవిత భవిష్యత్తు పాడు చేసుకోవద్దని హితవు పలికారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల పరిరక్షణ చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో పోలీసులు వెంటనే స్పందించి వారి బాధ్యత వారు నిర్వహించారన్నారు. నిరసనగా సోమవారం విధులు బహిష్కరిస్తున్నానన్నారు. దాడి చేసిన వారిపై వెంటన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సత్యనారాయణ, న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, టి. రాజ గంగన్న, జి.కిషోర్‌నాయక్, ఎం.రాజశేఖర్, ఎస్.రాఘవేంద్ర, కే.వినయ్ కుమార్, ఎస్.వేణుగోపాల్, బి. రవికుమార్, జి.పరమేశ్వర్, తదిలరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

నిర్మల్‌లో 43.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

నిర్మల్ కల్చరల్, మే 5 : నిర్మల్ జిల్లాలో ఆదివారం 43.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండురోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు పేర్కొంది. శనివారం అధికంగా 45.7 డిగ్రీలు నమోదైంది. ఎండల ఉధృతికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎన్నికలు సైతం సమీపిస్తుండడంతో ఓటింగ్‌శాతంపై ప్రభావం చూపుతుందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఎండ వేడిమి తట్టుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

దిలావర్‌పూర్, మే 5: మండల కేంద్రానికి చెందిన రైతు కొప్పుల సాయన్నకు చెందిన మొక్కజొన్న పంట షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. కొప్పుల సాయన్న నాలుగు ఎకరాల్లో వేసంగి మొక్కజొన్న పంట సాగు చేశారు. పంట కోసి నూర్పిడి కోసం సామెర్లు (కుప్పలు కుప్పలు)గా వేశాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం పంటభూమిలో ఉన్న విద్యుత్ స్తంభంపై షాట్ సర్క్యూట్ కావడంతో నిప్పు రవ్వలు కిందపడి మొక్కజొన్న కుప్పలపై పడ్డాయి. క్షణాల్లో మంటలు చెలరేగడంతో వెంటనే అప్రమత్తమైన సాయన్న కేకలు వేయగా చుట్టుపక్కల రైతులు వచ్చి పంప్‌సెట్ ఆన్‌చేసి నీటిని వదలడంతో పాటు చెట్లకొమ్మలతో మంటలు ఆర్పారు. అయితే ఈ ప్రమాదంలో దాదాపు ఎకరం పంట కాలి బూడిదైందని రైతులు తెలిపారు.



కాలి బూడిదైన మొక్కజొన్న, పైపులు

వడదెబ్బతో వృద్ధురాలి మృతి

నిర్మల్ అర్బన్, మే 5 : వడదెబ్బతో ఆదివారం ఓ వృద్ధురాలు మృతిచెందింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో ని బంగల్‌పేట్‌కు చెందిన కాళ్ల లక్ష్మి అలియాస్ గం గమ్మ (75) ఆదివారం వడదెబ్బతో మృతిచెందింది. ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో శనివారం నుంచి ఆమె తీవ్రంగా నీరసించి ఉంటోంది. ఆదివారం ఇంట్లో నీరసంతో అకస్మాత్తుగా కిందపడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత 10 రోజుల నుంచి నిర్మల్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ప్రతీరోజు 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు చేరుకుంటుండడంతో పిల్లలు, మహిళలు, వృద్ధులు వేడిమికి తట్టుకోలేక తల్లడిల్లిపోతున్నారు. మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని ప్రధానవీధులన్నీ కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఇంటి నుంచి బయటికి వచ్చేందుకు జనం జంకుతున్నారు. కూలర్‌లు, ఏసీలలో సేదతీరుతూ బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

మహిళలు.. మహారాణులు!

● ఆదిలాబాద్ పార్లమెంట్‌లో మహిళా ఓటర్లే ఎక్కువ

ఉట్నూర్, మే 5: అన్నిరంగాలలో సగభాగం అంటున్న మహిళలు ఈ నెల13న జరుగనున్న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉమ్మడి జిల్లాలోని నిర్మల్,ఆదిలాబాద్,కమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లి నియోజక వర్గాల పరిధిలో 16లక్షల 50వేల 175 మంది మొత్తం ఓటర్లు ఉన్నారు.

● నియోజక వర్గాల వారీగా..

నిర్మల్ నియోజక వర్గంలో 2,58,314 మంది మొత్తం ఓటర్లు కాగా 1,23,583 మంది పురుష ఓటర్లు కాగా 1,36,304 మంది మహిళ ఓటర్లు ఉన్నారు.ముథోల్ నియోజక వర్గంలో ,254,579 మంది మొత్తం ఓటర్లు కాగా 1,23,583 మంది పురుషులు, 1,30978 మంది మహిళ ఓటర్లు, ఖానాపూర్ నియోజక వర్గంలో 224523 మంది మొత్తం ఓటర్లు ఉండగా 109685 మంది ఓటర్లు పురుషులు, కాగా 114825 మంది మహిళ ఓటర్లు, బోథ్ నియోజక వర్గంలో 211313 మొత్తం ఓటర్లు ఉండగా 102458 మందిపురుషులు, 108852 మంది మహిళ ఓటర్లు, ఆదిలాబాద్ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 245137 మంది మొత్తం ఓటర్లు



కాగా 119848 మంది పురుషులు, 125283 మంది మహిళ ఓటర్లు, సిర్పూర్ టీ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 229101 కాగా 114522 మంది పురుషులు,114567 మంది మహిళ ఓటర్లు ఆసిఫాబాద్ నియోజక వర్గంలో 227208 మంది మొత్తం ఓటర్లు ఉండగా 112788 పురుష ఓటర్లు కాగా 114567 మంది మహిళ ఓటర్లు ఉన్నారు.మహిళ ఓటర్లను ప్రభావితం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల సైతం కృషి చేస్తున్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 42వేల 338



ఓటు హక్కు వినియోగించుకుంటున్న మహిళా ఓటర్లు

మంది మహిళ ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉండగా ఇతరుల సైతం 87 మంది ఓటర్లు ఉన్నారు.

● ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యపోటీ..

ఏది ఏమైనా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో మూడు ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొందిఆదిలాబాద్ ఎన్నికల్లో మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి మహిళ అభ్యర్థి ఆత్రంసుగుణ పోటీ చేస్తూ ఉండడంతో మహిళ ఓటర్లు మహిళను ఆధరించి అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి, మాజీ ఎంపీ గోడంనగేష్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పోటీ పడుతున్నారు.

రిమ్స్ ఎదుట
ఆటోను ఢీకొన్న డీసీఎం

ఆదిలాబాద్ అర్బన్, మే 5: ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రి ఎదు ట ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని ఖుర్షిద్‌నగర్ కాలనీకి చెందిన రాథోడ్‌సికిందర్ ఆటోలో అతడి అత్తమ్మను తీసుకొని రిమ్స్ నుంచి బయటకు వస్తుండగా గుర్తుతెలియని డీసీఎం ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో వారిద్దరు తీవ్రంగా గాయపడగా సికిందర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో అతడిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు పంపించారు.



పిల్లాపాపలతో ఒంటెలపై వెళుతున్న రాజస్థానీలు

ఎండలోనూ ఎడారులను దాటి..!

● మేత కోసం మైళ్ల దూరం వచ్చిన రాజస్థానీయులు

తాంసి, మే 5: అగ్నిగోళంగా మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా మండు టెండల్లో ఎండలను సైతం లెక్క చేయకుండా మండుటెండల్లోనూ పశువులను మేపేందుకు కోసం రాజస్థానీలు పిల్లపాపలతో ఆదిలాబాద్ జిల్లా చేరుకున్నారు. వంద కాదు... రెండు వందల కిలో మీటర్లు కాదు.. ఏకంగా వేలాది కిలో మీటర్ల దూరం నుంచి రాజస్థానీ రాష్ట్రానికి చెందిన పలువురు గొర్రెల కాపరులు తాంసీ మండలానికి చేరుకున్నారు. ఎడారులు దాటి ఇక్కడి పంట పొలాల్లో వారి గొర్రెలను మేపేందు కోసం ఒంటలపై ప్రయాణం చేస్తూ వచ్చారు. మండలంతోపాటు చుట్టూ పక్కల ఉన్న మండలాల్లో సైతం వారు వెళ్లి తమ గొర్రెలను మేపుకుంటున్నారు. రోడ్డుపై ఒంటెలతో వెళుతున్న వీరిని వాహనచోదకులు ఆసక్తిగా చూశారు. వీరిని ఆదివారం 'ఆంధ్ర జ్యోతి' పలకరించగా తమ ప్రాంత మంతా ఎడారిలో నిండి ఉండటంతో తమతమ పశువులను మేపేందుకు కోసం ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. మేత కోసం వచ్చిన ఈ రాజస్థీనీలకు ఇక్కడి రైతులు సహకారం అందిస్తున్నారు. తమ పొలాల్లో గొర్రెలను ఉంచుకోవడంతో రైతులకు ఎరువుగా లభిస్తుంది.

బీఆర్ఎస్‌కు 50మంది కార్యకర్తల రాజీనామా

తలమడుగు, మే5: పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్ తప్పడంలేదు. మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన 50మంది యువకులు బీఆర్ఎస్ పార్టీకి శనివారం రాజీనామా చేసి ఆదివారం టీపీసీసీ సమన్వయకర్త తలమడుగు జడ్పీటీసీ గోక గణేష‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని ఆ పార్టీలో చేరారు.సుంకిడి గ్రామానికి చెందిన మండల యువ నాయకులు పన్నాల ప్రేమసాగర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు లభించడం లేదన్నారు.అందుకే ఆపార్టీకి రాజీనామా చేసి ప్రజల కోసం సీఎం రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమ కోసం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై తలమడుగు జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి ఎంపీపీ కళ్యాణలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇందులో మాజీ జడ్పీటీసీ బాపన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్‌రావు, గాజుల సాంబశివ్, సుంకిడి, ఎంపీటీసీ వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్‌కు షాక్!!

ఉట్నూర్: ఖానాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితికి అడుగడుగున షాక్ తగులుతునే ఉంది. ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ నాయకులను కార్యకర్తలను కలుపుకోవడం లేదని భావించిన సీనియర్ నాయకులు పార్టీని వీడుతున్నారు. ఉట్నూర్ మండల పార్టీ అధ్యక్షుడు కందుకూరి రమేష్, వైస్ ఎంపీపీ దావులే బాలాజి,మాజీ జడ్పీటీసీ వాఘ్మారే జగ్జీవన్, సీనియర్ నాయకులు జాదవ్‌సుమన్ బాయి, కుటికల ఆశన్న, నారాయణరావు, తదితరులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆదివారం ఉట్నూర్ మండలంలోని లింగోజీ తండా ఎక్స్‌రోడ్డు వద్ద జరగిన కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్, మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్‌లు బీఆర్ఎస్ నాయకులకు బీజేఊప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొండేరిరమేష్, ధన్‌లాల్‌నాయక్, బింగి వెంకటేశ్, సాడిగేరాజేశ్వర్, రాజశేఖర్, దేవిదాస్, పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో సమ్మేళనంకు హాజరైన పూర్వ విద్యార్థులు

'క్రమశిక్షణకు మారుపేరు శిశు మందిరాలు'

ఉట్నూర్, మే5: శ్రీసరస్వతీ శిశుమందిరాలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచాయని పూర్వ ప్రధానోపాధ్యాయుడు నల్ల కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల 2005-06 పూర్వ విద్యార్థులు నిర్వహించిన అపూర్వ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలను ఒకరికి ఒకరు నెమరు వేసుకున్నారు. శ్రీసరస్వతి శిశుమందిరాలలో విద్యను అభ్యసించడం ద్వారా క్రమశిక్షణతో పాటు దేశభక్తిని నేర్చుకుందామని, నేటితరం విద్యార్థులకు కూడా తల్లిదండ్రులు క్రమశిక్షణతో పాటు దేశ భక్తిని అలవాటు చేయాల్సిన అవసరం ఉందని పూర్వవిద్యార్థులు పేర్కొన్నారు. తల్లిదండ్రులతోపాటు గురు భక్తి కలిగి వినయం విధేయతతో చదువుకోవడం ద్వారా తాము క్రమశిక్షణతో ఉన్నామన్నారు. నల్లకిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రావడంతో తెలుగు మాధ్యమం పట్ల తల్లిదండ్రులు కూడా అంత ఆసక్తి చూపించడం లేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, అగ్నిహోత్రం, హారిత, నర్సారెడ్డి, శివశ్రీ, శాంతన్‌రావ్, డాక్టర్ సంతోష్, ప్రశాంత్, కిరణ్, మిథున్, ఫరీన్తబస్సుమ్, గోపి, సంతోష్ రాహుల్, బాలాజి, సాయికృష్ణ, అశ్రిత,రేవతి తదితరులున్నారు.

'మతం అడ్డుపెట్టి ఓట్లు రాబట్టేందుకు బీజేపీ కుట్ర'

మావల, మే 5 : మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఆదివారం జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్‌లో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ పలువురు మహిళలను, యువతను, వృద్ధులను కలిసి కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్ర మేనిఫెస్టో అంశాలను వివరించారు. కార్యక్రమంలో లింగన్న, దూరవ నాని, కొరటి ప్రభాకర్, నాగరాజు, విష్ణు, రంజిత్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎడారిగా మత్తడి వాగు ప్రాజెక్టు

● గట్టు కింది రైతుల ఆందోళన

తాంసి, మే 5: మండలంలోని వడాడి గ్రామ సమీపంలో ఉన్న మత్తడి వాగు ప్రాజెక్టు ఎడారిని తలపిస్తుంది. మొన్నటి వరకు నిండు కుండలా కనిపించిన మత్తడి వాగు ప్రాజెక్టు ప్రస్తుతం నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే రానున్న రెండునెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 277.50 మీటర్లు కాగా ప్రస్తుతం 101.10 మీటర్లకు చేరుకుంది. గత నెల రోజుల క్రితం నిండుకుండలా కనిపించిన మత్తడి వాగు ప్రాజెక్టు ప్రస్తుతం ఎడారిగా కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో మొలిసిన గడ్డిని పశువులు మేస్తున్నాయి. ప్రాజెక్టులో అక్కడక్కడ మాత్రం కొద్దిపాటి నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి నీరు రావడం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రాజెక్టు కింద రబీ పంటలు సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోపక్షం రోజుల్లో జొన్న, వేరుశనగ కోత కు వచ్చే ఆకాశమున్నందున ప్రాజెక్టులో నీళ్ళు లేకపోవడంతో తమ పం ట చేతికి వస్తుందో లేదో అని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



పూర్తిగా ఎండిపోయిన ప్రాజెక్టు

నిప్పుల కొలిమి

● ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ, భీంపూర్ మండలాల్లో రెడ్ అలర్ట్





ఉదయం 11 గంటల సమయంలో నిర్మానుష్యంగా మారి కనిపస్తున్న జాతీయ రహదారి

ఆదిలాబాద్ అర్బన్, మే 5: ఆదిలాబాద్ జిల్లాలో గత పక్షం రోజులుగా మాడుపగిలే ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదు కావడంతో నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఉదయం నుంచే 9.30 గంటల నుంచే భానుడి భగభగలకు పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఆదివారం జిల్లా సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు 44.3డిగ్రీలు నమోదు కాగా కనిష్ట ఉష్ణోగ్రతలు 22.7 డిగ్రీలుగా నమోదయ్యాయి. జిల్లాలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నేరడిగొండ మండలంలో 45.3, భీంపూర్ 45.0 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఈ రెండు మండలాలో రెండు అలర్ట్‌ను ప్రకటించారు. అలాగే బేల మండలంలో 44.6, ఆదిలాబాద్‌రూరల్ మండంలో 44.1, జైనథ్‌లో 44.0, బోథ్‌లో 43.9, ఉట్నూర్‌లో 43.0 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జిల్లా వ్యాప్తంగా 40 డిగ్రీలకు పైగానే..

జిల్లా వ్యాప్తంగా 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళన రేపుతుంది. గతేడు జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతల తీవ్రత మరింత ఉంటుందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మండుతున్న ఎండల తీవ్రతకు చిరు వ్యాపారులు, రైతు, ఉపాధి కూలీలు అల్లాడుతున్నారు. అత్యవసర సమయంలో ప్రజలు గొడుగు సహాయంతో బయటకు వెళ్తున్నారు. జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఉదయం, సాయంత్రం వేళల్లోనే పనులు ముగించుకుని జనం ఇంటికే పరిమితమవుతున్నారు. రైతులు వ్యవసాయ పనులను ముగించుకుని మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో జనసంచారం కూడా పూర్తిగా స్తంభించి పోయింది. మరికొన్నాళ్ల పాటు అప్రమత్తంగా ఉంటేనే ఆపదలు దూరమవుతాయని వైద్యులు చెబుతున్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలి

● రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు బొర్రన్న

తాంసి, మే 5: తాంసి మండలంలోని పాలోడి గ్రామానికి చెందిన రాయల పోశెట్టి అనే రైతు గత కొన్ని రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రన్న ఆదివారం పరామర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మృతుడు సాగు చేస్తున్న సొంత వ్యవసాయ భూమితో పాటు మరో ఆరు ఎకరాలను కౌలుకి తీసుకుని వ్యవసాయం చేసే వాడిని అన్నారు. దీంతో అప్పులు అధికమయ్యాయని ఆ అప్పులు తీర్చే మార్గం తెలియక ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు బొర్రన్న వెల్లడించారు. వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుంచి అతివృష్టి, అనావృష్టి ఉండటంతో కూడా అప్పులు పెరిగిపోయాయని తెలిపారు. వెంటనే మృతుడు రైతు కుటుంబానికి రైతు బీమాతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 194 జీవో ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ కుటుంబ యజమానురాలికి నెలకు ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు ఇతర సదుపాయాలు అందించాలని, వ్యవసాయ రంగంలో అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే విధంగా, చిరు ధాన్యాలను పండించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి రైతుకి నెలసరి ఆదాయం రూ.15 వేలు వచ్చే విధంగా ఆకు కూరగాయాలు ఇతర పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో రైతులు శంకర్, ఆశన్న, ఆశారెడ్డి, తదితరులు ఉన్నారు.

■ **వంద రోజుల్లో కేంద్ర నిధులు వంద కోట్లు తెచ్చాం..**

-డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, సిర్పూరు ఎమ్మెల్యే

సిర్పూరు ఎమ్మెల్యేగా గెలిచిన వందల రోజుల్లో తాను కేంద్రం నుంచి వంద కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ఈ నిధులతో సంజీవయ్యకాలనీ అండర్ బ్రిడ్జి , చింతగూడ-కాగజ్‌నగర్‌కు ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే సిర్పూరు నియోజకవర్గంలో పలు ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను గెల్పిస్తే సిర్పూరు నియోజకవర్గంతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు వస్తాయన్నారు.

■ **బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం..**

-పాయల శంకర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే

కేంద్రంలో ఉన్న బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. బీజేపిని ఆదరించి ఓటేయాలన్నారు. కాంగ్రెస్ పాలన అంతా కూడా అవినీతి మయంగా ఉండేదన్నారు. బీజేపీతోనే నిరూపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేష్‌కు అధిక మెజార్టీతో గెల్పించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు.

■ **మూడోసారి బీజేపికి అవకాశం..:**

-రామరావు పటేల్, ముథోల్ ఎమ్మెల్యే

కేంద్రంలో మూడోసారి బీజేపీ అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బీజేపీతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ గెలిపించాలని కోరారు.



హాజరైన జనం

40 వేల కోట్లతో అభివృద్ధి పనులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

- కేంద్రంలో మళ్లీ 'మోదీ' ప్రభుత్వమే
- తెలంగాణలో 10 సీట్లు గెలుచుడు తథ్యం
- మచ్చలేని బీజేపీ పాలనతోనే ప్రజల్లో ఆదరణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ హయాంలో అవినీతి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచుతాం
- జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టును పట్టించుకోని గత ప్రభుత్వాలు
- కాగజ్‌నగర్ వికాస సంకల్ప సభలో అమిత్‌షా

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్, మే 5: తెలంగాణలో తాము 40వేల కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ ఎస్పీఎం క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన వికాస సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. 40వేల కోట్లతో మంచిర్యాల నుంచి ఉట్నూరు మీదుగా ఆదిలాబాద్‌కు బ్రాడ్‌గేజ్ రైల్వే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బీజేపీ హయాంలో చేపట్టిన ప్రత్యేక నిబంధనలతో పరిశ్రమలు పునరుద్ధరణ జరిగినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడుతలుగా ఎన్నికలు పూర్తి అయ్యాయన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 100 సీట్లు వస్తాయని, మూడో విడత పూర్తి అయ్యే వరకు 200పై చిలుకు స్థానాలు సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు పూర్తి అయ్యాక ఈ సంఖ్య 250కి చేరుకుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజు రోజుకు బీజేపీ ఓటు గణనీయంగా పెరుగుతోందని లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు స్థానంతోపాటు రాష్ట్రంలోని పదిస్థానాల్లో బీజేపీ గెలుపు తథ్యమని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల తప్పుడు వీడియోలతో ప్రచారం చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి తెలంగాణ రాష్ట్రంలో రాగానే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను పెంచుతామన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం 70సంవత్సరాలుగా ఏలి అవినీతిపాలన చేసినట్టు పేర్కొన్నారు. రాంమందిర్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. 2019లో రెండవ సారి మోదీ ప్రధాని కాగానే రాంమందిర్ నిర్మించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు బీజేపీ పీఎం మోదీ పాలనలో మచ్చలేని పాలన అందించినట్లు, మూడోసారి కూడా మోదీ ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలను పెంచి పోషించిందమన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే తప్పకుండా ముస్లిం రిజర్వేషన్‌ను తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అదనంగా వర్తింపజేస్తామని ప్రకటించారు.

● **విమోచన దినోత్సవాన్ని జరపని పార్టీలు..**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ హయాంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపలేదన్నారు. కానీ తెలంగాణలో ఇప్పటికీ తెలంగాణ విమోచన దినోత్సవం జరుగుతుందంటే కేవలం అది బీజేపీ పార్టీతోనే అని గుర్తు చేశారు. ఏబీసీ అంటే అసదుద్దీన్ ఓవైసీ, బీ అంటే బీఆర్ఎస్ పార్టీ, సీ అంటే కాంగ్రెస్ పార్టీ తెలిపారు. ఎంఐఎం పార్టీని ఈ రెండు పార్టీలు వ్యతిరేకించవన్నారు. కానీ తాము ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని పేర్కొంటూ దీన్ని తప్పుగా ఫేక్ వీడియోలు సృష్టించినట్లు తెలిపారు. ఈ వీడియో రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి కూడా షేర్ చేసినట్లు తెలిపారు. బీజేపీ నిరుపేదల కోసం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అవినీతితో నిండిపోయినట్లు వివరించారు. రానున్న రోజుల్లో బీజేపీని ఆదరించి ఓటేసి గెల్పించాలని కోరారు. ప్రాణహిత ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. మూతబడిన పరిశ్రమలకు నిబంధనలను సడలించటంతో కాగితపు పరిశ్రమలు పునరుద్ధరణ జరిగినట్లు పేర్కొన్నారు. బీజేపీ నిరుపేదల కోసం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీని ఆదరించి ఓటేసి గెల్పించాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయటంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ధనదోపిడీకి తెరలేపింది పూర్తిగా బీఆర్ఎస్ పార్టీ అన్నారు. బీజేపీ మూడోసారి గెలిస్తే ప్రపంచలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించబోతోందన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు హరీష్‌బాబు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాయల శంకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గోడం నగేష్, నాయకులు శ్రీనివాస్, అరిగెల నాగేశ్వర్‌రావు, రాథోడ్ రమేష్, మాజీమంత్రి అమర్‌సింగ్ తిలావత్, తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి అమిత్ షాతో మాట్లాడుతున్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

● **లేనిపోని ఆరోపణలు చేస్తున్న రాహుల్‌గాంధీ**

కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాహుల్‌బాబా ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. తాము కరోనా సమయంలో ఉచిత టీకాలు ఇస్తే రాహుల్‌బాబా ఈ వ్యాక్సిన్‌లు అంతా కూడా మోదీ వ్యాక్సిన్లు అంటూ విస్తృత ప్రచారం చేసినట్టు తెలిపారు. చివరకు రాహుల్‌బాబా, సోదరి కలిసి చీకట్లో టీకాలు వేయించుకున్నట్టు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్టు తెలిపారు. కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛా స్వతంత్రం ఇచ్చేందుకు ఆర్టికల్ 370 రద్దు చేసినట్టు తెలిపారు. పుల్వామా దాడులు చేస్తే పీఎం మోదీ దేశ సైన్యంతో పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రయిక్ చేసి ప్రతీకారం చేసి ఉగ్రవాదులను మట్టుకరిపించినట్లు గుర్తు చేశారు. పీఎం మోదీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత కరోనా టీకాలు, 12కోట్ల మందికి గ్రామీణప్రాంతాలకు టాయిలెట్ నిర్మాణాలు, 10కోట్ల మందికి ఉజ్వల్ సిలిండర్ల పంపిణీ చేశామన్నారు. 80కోట్ల మందికి ఐదు కిలోల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసినట్టు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా ఇప్పుడు రాహుల్‌బాబాకు ఏటీఎంగా తెలంగాణ ఉపయోగపడుతోందన్నారు.

అమిత్‌షా సభకు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు



పెంచికలపేట నుంచి బీజేపీ సభకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

పెంచికలపేట/దహెగాం/సిర్పూర్(టి), మే 5: కాగజ్‌నగర్ పట్టణంలో కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా నిర్వహించిన సభకు పెంచికలపేట, దహెగాం, సిర్పూర్ (టి) మండలాల నుంచి పెద్దసంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. దహెగాం మండలం నుంచి ఆ పార్టీ మండలాధ్యక్షుడు ధనుంజయ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వివిధ వాహనాలపై తరలివెళ్లారు.

ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఆసిఫాబాద్, మే 5: ఆసిఫాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గతంలో సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, నిసార్, అహ్మద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: వాంకిడి మండలం జంబులధరి, వాంకిడి గ్రామాల్లో ఆదివారం జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పెంటయ్య, రమణ, ఎంపీటీసీ ప్రవీణ్, తుకారాం,వినోద్, జైరామ్ తదితరులు పాల్గొన్నారు.



వాంకిడిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిర్పూర్(యు): మండలంలోని బాండేయర్, ముంజీగూడ తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కుంర భీంరావ్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే గ్రామాల్లో కనబడుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలం చెందిందని ఆరోపించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

భారీ బందోబస్తు మధ్య సభ

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్, మే 5: కాగజ్‌నగర్‌లో నిర్వహించిన కేంద్ర మంత్రి బహిరంగ సభకు కేంద్ర, రాష్ట్ర బలగాలు భారీ బందోబస్తు కల్పించాయి. సర్‌సిల్క్ హెలిప్యాడ్ ప్రాంతాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకున్నారు. సభా ప్రాంగణానికి వచ్చే రహదారిలో పోలీసులు అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. సర్‌సిల్క్‌లోని శిశుమందిర్ పాఠశాల గ్రౌండు, వెల్ఫేర్ గ్రౌండులో రెండు హెలిప్యాడ్‌లను ఏర్పాటు చేశారు. ఒక హెలిక్యాప్టర్‌లో మంత్రి రాగా, మరో హెలిక్యాప్టర్‌లో భద్రాత సిబ్బంది వచ్చారు. సభాప్రాంగణం వద్ద ఎలాంటి వాహనాలను అనుమతించలేదు. బందోబస్తులో జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ కరుణాకర్, సీఐలు శంకరయ్య, రాంబాబు, సాదిక్‌పాషా, సతీష్, అంజయ్య, ఎస్సైలు, కేంద్ర బలగాలు భారీ బందోబస్తును నిర్వహించాయి. అలాగే ఉమ్మడి జిల్లా నుంచి వివిధ ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి: డీవైఎఫ్ఐ



సమావేశంలో మాట్లాడుతున్న కార్తీక్

వాంకిడి, మే 5: మతోన్మాద బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడాలని డీవైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి కార్తీక్ కోరారు. ఆదివారం మండలంలోని ఖిరిడి గ్రామంలో డీవైఎఫ్ఐ మండలకమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో రాక ముందు యువతకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిం దన్నారు. పది సంవత్సరాలలో ప్రభుత్వం నూతన పరిశ్రమలు మంజూరు చేయలేదని, పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్ర మంలో నాయకులు నిఖిల్, శ్రీకాంత్, తిరుపతి, కళ్యాణ్,తిరుపతి, కిరణ్, చరణ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భానుడి ప్రతాపంతో వెలవెలబోయిన సంత

బెజ్జూరు, మే 5: భానుడు ఉగ్రరూపం దాలుస్తుండడంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. 15రోజులుగా ఎండ తీవ్రం పెరుగుతోంది. ప్రతిరోజు ఉష్ణోగ్రతలు 44డిగ్రీలకు పైగా నమోదు అవుతుండడంతో జనం బయటికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రభావం మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంతపై స్పష్టంగా కనిపించింది. ఎండ తీవ్రత కారణంగా జనం సంతకు రాకపోవడంతో వెలవెలబోయింది. ఎండకారణంగా క్రయవిక్రయదారులు లేక సంతపూర్తిగా బోసిపోయింది. మరో వారం వరకు ఎండల తీవ్రత ఇదేవిధంగా కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



రద్దీ లేని బెజ్జూరు వార సంత

రేషన్ బియ్యం పట్టివేత

సిర్పూర్(టి), మే 5: వివిధ మండలాలనుంచి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 18.5క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు వెంకట్రావుపేట చెక్‌పోస్టు వద్ద వేచి ఉండగా కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాల తదితర మండలాలకు చెందిన ఎనిమిది మంది వ్యక్తులు పి కీర్తన, పెరుగు తులసీరాం, మౌల్కర్ తుకారాం, దుర్గం ఎర్రయ్య, బురుగు సత్తయ్య, చునార్కర్ విఠల్, సత్పుతే సంపత్, దిగిడి భీమయ్య ద్విచక్రవాహనాలపై పీడీఎస్ బియ్యంను మహారాష్ట్రకు తరలిస్తుండగాపట్టుకున్నట్లు తెలిపారు. బియ్యం సీజ్‌చేసివారిపై 6(ఎ) కేసునమోదు చేసి పైఅధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.



పట్టుబడ్డ పీడీఎస్ బియ్యం



● మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

బీజేపీని ఓడించండి: సీఐటీయూ

రామకృష్ణాపూర్, మే 5: బొగ్గుగనుల వేలం చట్టం తెచ్చిన బీజేపీని ఓడించాలని సీఐటీయూ నాయకులు అన్నారు. ఆదివారం రామకృష్ణాపూర్‌లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ ఎండల వేడినుంచి కార్మికులను రక్షించాలన్నారు. ఓసీలలో ఇస్తున్నట్లు కార్మికుల సంక్షేమం దృష్ట్యా గనుల పైన, వివిధ డిపార్ట్మెంట్‌లలో సర్ఫేస్‌లలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికవాడలో డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచి వర్షానికి కార్మికుల క్వార్టర్లలోకి నీళ్లు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కొత్త గనులకు అనుమతులు ఇవ్వకుండా వేలం పాటలు పెట్టి ప్రైవేటు వారికి అప్పగిస్తూ కోల్‌ఇండియా, సింగరేణి ఉనికి కోల్పోయేలా చేస్తోందన్నారు. బీజేపీని ఓడించి ఇండియా కూటమి బలపరుస్తున్న పెద్దపెల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, జడల ప్రవీణ్, నాగవల్లి శ్రీధర్, ధనశెట్టి సురేష్, రమేష్, అలవాల అభిలాష్ పాల్గొన్నారు.

పని వేళలపై దిగివచ్చిన యాజమాన్యం

మందమర్రిటౌన్, మే 5: ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉద్యోగుల పనివేళలు మార్చాలని ఏఐటీయూసీ చేపట్టిన ఆందోళనలకు యాజమాన్యం దిగివచ్చి పనివేళలు మార్చిందని ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాటాలు చేస్తామన్నారు.

పనివేళల మార్పునకు అంగీకరించిన యాజమాన్యం

● పెదవి విరుస్తున్న కార్మికులు ● 2 గంటల మినహాయింపు కోసం పట్టు

శ్రీరాంపూర్, మే 5: ప్రతి వేసవికంటే ఈసారి ఎండవేడి తీవ్రత ఎక్కువగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మరణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అయితే సింగరేణిలో పనిచేసే కార్మికులు సైతం ఎండదెబ్బ నుంచి తప్పించుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఓసీపీలు, సీహెచ్‌పీలు, ఆటో వర్క్‌షాప్‌లు, ఇతర విభాగాలలో పనివేళలు మార్చాలని డిమాండ్ పెరుగుతున్నవేళ యాజమాన్యం చేసిన మార్పులపై కార్మికులు పెదవి విరుస్తున్నారు.

భారీగా ఉష్ణోగ్రతలు..

రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఇప్ప టికే 45డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి. సోమ వారం జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు 46.3డిగ్రీలుగా నమోదయ్యాయి. కేంద్రప్రభుత్వ వాతావరణశాఖ ఎల్లో, రెడ్ అలర్టులు జారీ చేస్తోంది. ఎవరూ బయట తిరగవద్దని, ఇళ్లల్లోనే ఉండా లని, అవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచిస్తున్నారు. ఇక సింగరేణిలో సరేసరి. మరింత అధికంగా ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఓసీపీలు, సీహెచ్‌పీలలో కార్మికులు ఆరుబయట పనులు చేయాల్సి ఉంటుంది. ఉదయం నుంచి తీవ్ర ఉష్ణోగ్రతలుండగా, పనులు చేయడంతో కార్మికులు ఎండ బారిన పడి అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంది.

పనివేళలు మార్చాలని డిమాండ్

ఓసీపీలు, సీహెచ్‌పీలు, బయట పనులు జరిగే ఇతర స్థలాల్లో ఎండవేడిమితో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనివేళలు మార్చాలని, ఎనిమిది పనిగంటలకు బదులుగా ఆరు పనిగంటలు ఉండాలని కార్మికవర్గంవిజ్ఞప్తి చేస్తోంది. మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, షెల్టర్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం అన్ని ఏరియాల్లో వినతిపత్రాలు అందించారు. సోమవారం అర్థనగ్న ప్రదర్శన చేసేందుకు సిద్ధమయ్యారు. ఇతర యూనియన్లు సైతం పనివేళల మార్పును కోరుతున్నాయి.



నోటీసులు జారీ..

యూనియన్ల డిమాండ్ల నేపథ్యంలో పనివేళలు మార్చుతూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. అధికారికంగా సర్క్యులర్ ఇవ్వనప్పటికీ ఓసీపీలు, సీహెచ్‌పీలు, వర్క్‌షాప్‌లు, తదితర ప్రాంతాల్లో నోటీసులు అంటించారు. ఇందులో మొదటి బదిలీ ఉదయం6నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు. రెండవబదిలీ మధ్యాహ్నం 4నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు, మూడవ బదిలీ రాత్రి 11నుంచి ఉదయం 7గంటల వరకు, పంప్స్, ఎలక్ట్రికల్, సేఫ్టీ, జనరల్ షిఫ్టును ఉదయం 6నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, ఓసీపీ లలో బ్లాస్టింగ్ ఉదయం 7నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు, లంచ్ బ్రేక్‌కు 30నిమిషాల చొప్పున కేటా యించారు. స్టోర్స్ ఆఫీస్‌స్టాఫ్ పని వేళల్లో మార్పు లేదని నోటీసుల్లో పేర్కొన్నారు.

కార్మికుల పెదవి విరుపు

2015లో 8గంటలకు బదు లుగా 6గంటల పనిదినాలు అమలు చేశారు. కానీ యాజ మాన్యం ఇప్పుడు ఇచ్చిన నోటీ సుల్లో 8గంటల పనిదినాలు ఉండేలా సమయాలను మార్చారు. దీనిపై కార్మికులు పెదవి విరుస్తున్నారు. గతంలో మాదిరిగా 6 గంటలు మాత్రమే అమలుచేయాలని కోరుతున్నారు.

సీఎండీని కలవనున్న ఏఐటీయూసీ

కార్మికవర్గం అభిప్రాయాన్ని గౌరవించిన ఏఐటీయూసీ నాయకులు సోమవారం సీఎండీ బలరాంను కలిసి పనివేళల మార్పులపై చర్చించనున్నారు. 2015మాదిరిగా అమలు చేయాలని కోరనున్నారు. ఆ తరువాతే అధికారికంగా సర్క్యులర్ జారీ అయ్యే అవకాశం ఉంది.

తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

- వి సీతారామయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు


ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓసీపీలు, సీహెచ్‌పీలు, ఇతర అవుట్‌డోర్ పనులు చేసే ప్రాంతాలలో పనివేళలు మార్చాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. వినతిపత్రాలు ఇచ్చాం. నిరసనలు తెలియజేశాం. కానీ గతంలో మాదిరిగా యాజమాన్యం స్పందించలేదు. ఏకపక్షంగా సమయాలను మార్చుతూ నిర్ణయం తీసుకోవడం విస్మయానికి గురిచేసింది. మొదటి బదిలీ ఉదయం 7నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, రెండ బదిలీ సాయంత్రం 4నుంచి రాత్రి 11గంటల వరకు, మూడవ బదిలీ రాత్రి 11నుంచి ఉదయం 7 గంటల వరకు మార్చాలని సీఎండీ బలరాంను కలిసి చర్చిస్తాం. సోమవారం మాత్రం పాత పనివేళలే కొనసాగుతాయి.



ఉష్ణోగ్రత చూస్తున్న ఓసీపీ సిబ్బంది

ఆంధ్రజ్యోతి

andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 44.3, కనిష్ఠం 22.7



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

సోమవారం 6 మే 2024



● గిర్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం





● నిరుపయోగంగా ఉన్న టీ ఫైబర్ యంత్రం



టీ ఫైబర్.. నో సిగ్నల్!

- జిల్లాలో అసంపూర్తిగా మారిన 'ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం'
- 2015లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన మెగా ప్రాజెక్టు
- నిధుల కొరత.. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ముందుకు సాగని పనులు
- మారుమూల గ్రామీణ పల్లెలకు ఇప్పటికీ ఇంటర్నెట్ సౌకర్యం కరువాయే..
- గ్రామ పంచాయతీల్లో అందని ఈ-సేవలు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా గ్రామీణుల ఆశలు నెరవేరేనా?!
- జిల్లావ్యాప్తంగా మొత్తం 468 గ్రామ పంచాయతీలు

బజార్‌హత్నూర్, మే 5: జిల్లాలో ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం అందించాలనే లక్ష్యంతో ప్రాంభమైన టీ ఫైబర్ ప్రాజెక్టు పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. సత్వర సేవలు, పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ కార్యలయాలతో పాటు ప్రతీ ఇంటికీ ఆన్‌లైన్ సేవలు అందించాలనే లక్ష్యం ఇప్పటికీ నెరవేరలేదు. 2015లో ప్రారంభమైన ఈ మెగా ప్రాజెక్టు.. 2022 నాటికే పూర్తికావాల్సి ఉంది. నిధుల కొరత, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పల్లెల్లో ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఏళ్లు గడుస్తున్నా.. గ్రామాల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడం లేదు.

నత్తనడకన పనులు

గ్రామాల్లో ఇంటింటికీ 20 ఎంబీపీఎస్, అలాగే విద్యాలయాలు, పంచాయతీ కార్యలయాలకు ఒక జీజీపీఎస్ కనీసవేగం కలిగిన బ్రాడ్ బ్యాండ్ సేవలను తక్కువ ధరకే అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ పథకం భారత్ నెట్‌లో భాగంగా జిల్లాలోని 17 మండలాల్లో గల 468 గ్రామ పంచాతీలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు వందల కిలోమీటర్ల మేర గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం పైపులైన్లతో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఫైబర్ ఆప్టిక్ కేబుల్ (ఓఎఫ్‌సీ) నిర్మాణం పనులు చేపట్టారు. ఆయా మండల కేంద్రాల్లోనూ ఆప్టికల్ లింక్ సెంటర్లను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి గ్రామాలకు అనుసంధానం చేశారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలకు, సొంత భవనాలు ఉన్న చోట ఎంఐ బాక్సులను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేదుకూ సోలార్ ఇన్వెటర్లు కూడా ఏర్పాటు చేశారు. కానీ కనెక్షన్ ఇచ్చేందుకు టెక్నికల్ పనులు ఇంకా మిగిలి ఉండడం గమనార్హం. పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలు దేవుడెరుగు.. కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయాలకు కూడా నెట్ కనెక్షన్ ఇవ్వడం లేదు. దీంతో కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేసిన పనులు వృథాగా మారాయంటున్నారు. ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయిన చొరవ చూపాల్సిన అవసరం ఉంది.



క్లస్టర్ల వ్యవస్థకు మంగళం

గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం లేక క్లస్టర్ల విధానం కనుమరుగైంది. గ్రామీణ ప్రాంతాల్ల అభివృద్ధి పనుల వివరాలు, ఆదాయ వ్యయాల సమాచారాన్ని పంచాయతీల వారీగా ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అయిదు నుంచి ఏడు గ్రామాలను కలిపి క్లస్టర్లుగా విభజించారు. వాటికి అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామగ్రి, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. వారికి ఆన్‌లైన్ విధానం, ఈ-పాలనపై శిక్షణ ఇచ్చారు. కొన్నాళ్ల తర్వాత గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం లేదనే సాకుతో ఈ విధానానికి మంగళం పాడారు. అందరికీ పంచాయతీ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావలనే సదుద్దేశంతో ప్రవేశ పెట్టిన క్లస్టర్ వ్యవస్థ నిర్వీర్యం కావడంతో గ్రామాల ప్రజలకు పంచాయతీ పాలన విదానం దూరమైంది. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పంచాయతీల వివరాలను పొందుపర్చడానికి మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందంటున్నారు. ప్రస్తుతం ప్రజలకు ఏదైనా అవసరం పడితే మండలకేంద్రానికి వెళ్లాల్సి వస్తోంది.

అందని మొబైల్ సిగ్నల్స్

గ్రామాల్లో సైతం ప్రస్తుతం ఇంటర్నెట్ సేవల వినియోగం పెరిగింది. ప్రైవేటు కంపెనీలు పెద్ద గ్రామాల్లో టవర్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇంటర్నెట్ సౌకర్యం లేని పల్లెలు ఇప్పటికీ చాలానే ఉన్నాయి. గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాల్లోని పల్లెల్లో మొబైల్ సిగ్నల్స్ అందక స్థానికులు ఇక్కట్లకు గురవుతున్నారు. రేషన్ డీలర్లు, పోస్టల్ ఉద్యోగులు, ఉపాధి హామీ సిబ్బంది సిగ్నల్స్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ-బ్యాంకింగ్, ఈ-గవర్నెన్స్, సోషల్ వైఫై, టెలీ మెడిసిన్, వీడియో కాన్ఫరెన్సులు, ఈ-క్లాస్‌ల వంటి ఎన్నో సేవలు టీ ఫైబర్ ప్రారంభమైతేనే గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

మాన్యువల్‌గానే పనులు

గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఇప్పటి మాన్యువల్ పద్ధతిలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. గ్రామానికి సంబంధించిన ఏదైనా సమాచారం కావాలంటే రికార్డులు వెతకాల్సిన పరిస్థితి ఉంది. ఇంటి పన్నులు, వివిధ అనుమతి పత్రాలు, లైసెన్సులు, అలాగే జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, పంచాయతీ ఆదాయం, ఆమోదించిన చెక్కులు, జీతాల రషీదు పనులు మాన్యువల్ పద్ధతిలోనే కొనసాగిస్తున్నారు. నెలనెలా పంచాయతీల ఆదాయ వ్యయాలను ఆన్‌లైన్ అడిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ పనులన్నింటికీ ఇంటర్నెట్ సిగ్నల్స్ అడ్డంకిగా మారిందంటున్నారు.

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న టీ ఫైబర్ పనులను పూర్తి చేయాలి

: జడల శ్రీనివాస్, రైతు, బజార్‌హత్నూర్



ప్రస్తుతం మారుతున్న కాలమాన పరిస్థితిల్లో ప్రతీ విషయం ఇంటర్నెట్‌తోనే ముడిపడి ఉంది. అందుకే టీ ఫైబర్‌తో ఇంటింటికీ కనెక్షన్ ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యం మంచిదే. అయితే ఏళ్లు గడుస్తున్నా దీనికి సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తికావడం లేదు. ఇప్పటికైనా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న టీ ఫైబర్ పనులను పూర్తి చేసి గ్రామ పంచాయతీల్లో ఈ-సేవలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.


సంక్షిప్త సమాచారం

సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే కేసులు : డీఎస్పీ

ఆదిలాబాద్ అర్బన్, మే 5: ఇటీవల క్రాంతినగర్‌లో జరిగిన ఘటనలో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఇరు వర్గాలకు చెందిన 40మందిపై నాలుగు కేసులు నమోదైనట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీసు యాక్ట్, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున అనుమతులు లేకుండా గూమిగూడడం, ర్యాలీలు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. క్రాంతినగర్‌లో ర్యాలీలకు, సభలకు, సమావేశాలకు, అనుమతులు లేవని, ప్రజలు ఎవరూ రాకూడదని అన్నారు. చట్ట వ్యతిరేకంగా గుమిగూడినట్లయితే సీసీటీవీ, మొబైల్ ఫోన్ వీడియోల ఆధారంగా గుర్తించి కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతులు లేకుండా సోషల్ మీడియాలో గుమిగూడడాన్ని వ్యాప్తి చేస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు జొన్న పంట కొనుగోళ్లు బంద్ : సీఈవో

ఇంద్రవెల్లి, మే 5: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని అనివార్య కారణాలల వలన ఈనెల 6, 7న రెండు రోజులు బంద్ చేయడం జరుగుతుందని పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 8న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మండల రైతులు గమనించి కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న డా.తిరుమలరెడ్డి

'సహజ పానీయాలు తాగాలి'

ఆదిలాబాద్ అర్బన్, మే 5: కూల్ డ్రింక్స్ మాని సహజ పానీయాలను తాగాలని ప్రముఖ వైద్యుదు డా.తిరుమలరెడ్డి అన్నారు. ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు బాగా ఉన్నాయని, ఎండలో తిరగకుండా ఇంటి వద్దనే ఉంటూ కూల్‌డ్రింక్స్ తాగకుండా సహజ పానీయాలు తాగినట్లయితే వడదెబ్బ భారీ నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. కూల్ డ్రింక్ తాగడం వల్ల డిహైడ్రేషన్ ఏర్పడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని అదే సహజ పానీయాలు తాగినట్లయితే మనకు చెమట రూపంలో వెళ్లిపోయిన లవణాలు సహజ పానీయాల ద్వారా మన శరీరానికి అంది మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. విద్యార్థులు మంచి ఆహార అలవాట్లు ఆచరించాలని, జంక్‌ఫుడ్స్ జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బెదుడ్కర్ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్, ఉపాధ్యక్షుడు యు.గంగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఓటు హక్కుపై అవగాహన

● టీవీ బటన్ నొక్కే ముందు.. ఓటు బటన్ నొక్కాలి : జిల్లా కలెక్టర్ రాజార్షిషా ● ఘన స్వాగతం పలికిన ఆయా గ్రామాల గిరిజనులు



భీంపూర్‌లో ఎడ్లబండిపై ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్



గోపాలకృష్ణ మఠంలో ఓటు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

భీంపూర్, మే 5: టీవీ బటన్ నొక్కే ముందు పోలింగ్ స్టేషన్ వెళ్లి ఈవీఎం బటన్ నొక్కాలని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. ఆయన ఆదివారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా భీంపూర్ మండల కేంద్రాన్ని సందర్శించారు. ఆయనకు భీంపూర్, అందర్‌బంద్, జలకోరి, గుంజల, బుర్కాగూడ, మార్కగూడ, మందపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు జిల్లా కలెక్టర్‌కు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎడ్లబండిపై ఎక్కి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అంగన్ బజార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదిన సోమవారం పండుగ వాతావరణంల పోలింగ్ జరగాలన్నారు. మండలంలో వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయం పెంచడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గోవింద్‌పూర్ గ్రామస్థులు కొత్తగా ఏర్పాటు చేసుకున్న గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ జామున బాయి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దీనికి ఆయన సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్రా సుధాకర్, ఎంపీపీ కుడిమేత రత్నప్రభ, సంతోష్, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణరావు, డీటీ హరిదాస్, ఐకేపీ అధికారి ప్రసాద్, ఆర్ఐలు అశోక్, శారదా, గిరిజన సీడం పురుషోత్తం, మడావి లింబాజి, రామేశ్వర్, సోయం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

● 13రకాల కార్డులలో ఏదైనా ఒకటి తీసుకెళ్లాలి

ఆదిలాబాద్ అర్బన్: ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు 13 రకాల కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా రిటర్నింగ్ అధికారి రాజార్షిషా తెలిపారు. అంతేకాకుండా అభ్యర్థులు తమ వెంట ఓటర్ కార్డు, ఆధార్‌కార్డు, ఎంఎస్ఆర్ఈజీఏ జాబ్‌కార్డు, ఫోటోతు ఉన్న పోస్టాఫీస్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, లేబర్ గుర్తింపుకార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇచ్చిన అధికారిక గుర్తింపుకార్డు, దివ్యాంగుల గుర్తింపుకార్డు వెంట తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

● గోపాలకృష్ణ మఠంలో..

ఆదిలాబాద్ అర్బన్: మే 13న జరిగే పోలింగ్‌లో ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని కూచిపూడి శిక్షకురాలు అవంతిక అన్నారు. గోపాలకృష్ణ మఠంలో కొనసాగుతున్న వేసవి శిక్షన శిబిరంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓట్ అనే ఆకారంలో కూర్చొని ఓటు ఆవశ్యకతను వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్‌కు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని శిక్షకురాలు అవంతిక విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. దేశ భవిష్యత్తు కోసం న్నప్పటి నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశంలోనే ఆదిలాబాద్‌లో అత్యధిక పోలింగ్ నమోదుకు కలెక్టర్ కృషి చేస్తున్నందున తమవంతుగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తమ ఇంట్లోని వృద్ధులకు ఉదయమే తీసుకెళ్లి ఓటు వేసేలా చూస్తామమని పలువురు చిన్నారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్నాపూర్‌లో వైభవంగా సామూహిక వివాహాలు

● నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

ఇంద్రవెల్లి, మే 5: మండలంలోని దస్నాపూర్ గ్రామంలో సంత్ సద్గురు పూలాజీ బాబా ధ్యాన్ కేంద్రంలో ఆంధ్ ఆదివాసీ సేవ సంఘం, దస్నాపూర్ ఆంధ్ ఆదివాసీ సామూహిక వివాహ వేడుక నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక వివాహ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో పదకొండు నూతన జంటలు ఏకమయ్యాయి. ఈ సామూహిక వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి, ఎంపీపీ పోటే శోభాబాయి, జడ్పీటీసీ పుష్పలత, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్‌లు హాజరైన నూతన వధు, వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి కట్నకానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్నాపూర్ గ్రామ పటేల్ కోటుడే పుండలిక్, ఆంధ్ ఆదివాసీ సేవ సంఘం జిల్లా అధ్యక్షులు ముఖడే విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాడే మారుతి, ఆంధ్ ఆదివాసి సమాజ్ పెద్దలు, ఇంగ్లే వామన్‌రావు, డాకురే రాందాస్, దశరథ్, పాండురంగ్, ఉత్తం, సాయినాథ్, కేశవ, ఆయా పార్టీల నాయకులు, బంధువులు, తదితరులు ఉన్నారు.





సామూహిక వివాహాల దృశ్యం (ఇన్‌సెట్‌లో హాజరైన ప్రజలు)



ఇంటింటా పోలింగ్ స్లిప్పులను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రాజమోహన్

పోలింగ్ సమయం పెంపును సద్వినియోగం చేసుకోండి : తహసీల్దార్

తలమడుగు, మే 5: ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎండలు ఎక్కువ ఉన్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ సమయం పెంపును ఓటర్లు సద్వినియోగ పర్చుకోవాలని తహసీల్దార్ కోరారు. అదే విధంగా ఓటు హక్కు కలిగిన ప్రతీఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తమ ఓటును స్వచ్ఛందంగా ఓటు వేయాలని సూచించారు. ఇప్పటికే మండలంలోని 28 గ్రామ పంచాయతీలో పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికీ వెళ్లి ఓటర్ స్లిప్పులను కుటుంబ 90శాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఓటర్ స్లిప్పులు అందని ఓటర్లు గ్రామాల్లో గల బీఎల్ఓలను గ్రామ పంచాయతీ సెక్రటరీలను సంప్రదించాలని సూచించారు. అంతేకాకుండా పోలింగ్ బూత్ రోజు పోలింగ్ కేంద్రాల్లో మండలంలోని 28 గ్రామ పంచాయతీలో గాను 27650 మంది ఓటర్లకు 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోలింగ్ కేంద్రాల్లో అధికారులకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్న అన్నారు. అనంతరం స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్, బీఎల్‌వో, తదితరులున్నారు.

ప్రశాంతంగా నీట్ ప్రవేశ పరీక్ష

● మొత్తం 1,833 మంది విద్యార్థులకు 48 మంది గైర్హాజరు

ఆదిలాబాద్ అర్బన్, మే 5: మెడికల్ కళాశాలలో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.20 నిమిషాల వరకు పరీక్ష కొనసాగింది. మధ్యాహ్నం 1.30గంటల వరకే అనుమతి ఇస్తామని చెప్పడంతో ఒంటి గంటకే విద్యార్థులు కేంద్రాలకు చేరుకు న్నారు. విద్యార్థుల హాల్ టికెట్, ఆధార్‌కార్డుతో పాటు బయోమెట్రిక్ విధానంతో హాజరును తీసుకున్నారు. పట్టణంలో మొత్తం మూడు కేంద్రాలు ఏర్పాటు చేసి వసతులు కల్పించారు. పట్టణంలోని మూడు కేంద్రాలు చవార అకాడమి 648, ఆర్యభట్ట ఇంటర్నేషనల్ స్కూల్‌లో 528, ఆర్యభట్ట హైస్కూల్‌లో 657 మొత్తం 1833 మందికి గాను 48 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు నీట్ పరీక్షల ఆదిలాబాద్ సిటీ కో ఆర్డినేటర్ తెలిపారు.



పరీక్షకేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థిని



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం